www.prajavinikidi.com RNI.No :TELTEL/2023/85745

# ప్రజా వినికిడి

మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న

ప్రజా వినికిడి మా అక్షరం-మీ ఆయుధం తెలుగు దినపత్రిక

తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు

జర్నలిజంపై ఆసక్తి కలిగిన విలేఖరులు కావలెను

ఆసక్తి గలవారు సంప్రదించండి

8978701613,70306545

సంపుటి - 2 సంచిక -153 మంగళవారం13 ఆగష్టు 2024 ఎడిటర్ : మారేపల్లి అశోక్ పేజిలు -6 వెల - 3/-

Published From Hyderabad : Cerculated in Hyderabad Rangareddy,Nalgonda,Khammam,Warangal,Mahaboobnagar,Medak and All Distircts

## అన్నపూర్ణ తెలంగాణాలో ఏమిటీ దుస్థితి?



**సాగుకు మా పాలనలో స్వర్ణయుగం**

**మీ పాలనలో రాతి యుగం**

**రేవంత్ సర్కార్ పై విరుచుకుపడ్డ కెటిఆర్**

**ఈ ఏడాదిలో ఏకంగా తగ్గిన 15.30 లక్షల ఎకరాల్లో విస్తీర్ణం**

**బురద రాజకీయాలే తప్ప సాగుకు నీళ్లిచ్చే సోయలేదు**

హైదరాబాద్ ఆగస్టు 12, ప్రజావినికిడి: కేసీఆర్ పాలనలో సాగుకు స్వర్ణయుగంగా ఉండేదని, అదే కాంగ్రెస్ పాలనలో వ్యవసాయానికి గడ్డుకాలం వచ్చిందని దుయ్యబట్టారు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్. ఈ మేరకు ఎక్స్' (ట్విట్టర్) వేదిగా ట్విట్ చేశారు. ఏడాది కాలంలోనే రాష్ట్రంలో 15.30 లక్షల ఎకరాల్లో సాగు విస్తీర్ణం తగ్గిందని విమర్శించారు. దేశానికే అన్నపూర్ణగా ఎదిగిన రాష్ట్రంలో ఎనిమిది నెలల్లోనే ఎందుకింత విధ్వంసం అని ప్రశ్నించారు.సంతోషంగా సాగిన సాగులో ఎందుకింత సంక్షోభం అని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో రైతులకు భరోసానే లేకుండా పోయిందన్నారు. రుణమాఫీ అని మభ్య పెట్టి పెట్టుబడి సాయన్ని ఎగ్గొట్టడం వల్లే రైతులకు ఈ అవస్థ అని తెలిపారు. బురద రాజకీయాలు తప్ప సమయానికి సాగు నీళ్లిచ్చే సోయి అసలే లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.సీఎం మాటలు కోటలు దాటుతున్నయ్, కానీ చేతలు మాత్రం సచివాలయం గేటు దాటడం లేదని ఎద్దేవా చేశారు. ఆదిలాబాద్ నుంచి అలంపూర్ వరకు అన్నదాతలది అత్యంత దయనీయ పరిస్థితి అని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పుల బాధతో అన్నదాతల ఆత్మహత్యలు, కౌలు రైతుల బలవన్మరణాలు అంటూ ట్వీట్ చేశారు.



**కొరియాలో సిఎం రేవంత్ బృందం పర్యటన**

**ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ సంస్థతో చర్చలు**

**మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత**

## హ్యుందాయ్ పెట్టుబడులు

దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మోటార్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. మిగతాది 2లో...

HYUNDAI

## బౌద్ధ స్థూపాల అభివృద్ధికి రోడ్ మ్యాప్

**అంతర్జాతీయ స్థాయిలో బౌద్ధ మహాస్థూపం**

**తీర్చిదిద్దేంకు చర్యలు తీసుకుంటాం**

**పర్యాటకులను ఆకర్షిస్తున్న నేలకొండపల్లి**

**భక్తరామదాసు ధ్యాన మందిరం,**

**భౌద్ధ స్థూపాల అభివృద్ధి తగిన విధంగా రోడ్ మ్యాప్ రెడీ**

**అధికారులను ఆదేశించిన ఉప ముఖ్యమంత్రి భట్టి**

**మంత్రులు పొంగులేటి, జూపల్లితో ఖమ్మం జిల్లాలో పర్యటన**

2 లో




## పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు

**ఏర్పాట్లను పరిశీలించిన సిఎస్ శాంతికుమారి**

**15న తొలిసారి జెండా ఎగురేయనున్న సిఎం రేవంత్**

హైదరాబాద్, ఆగస్టు 12,(జర్నలిస్ట్ వార్త): రేవంత్ రెడ్డి పంద్రాగస్టు వేడుకలను గోల్కొండ కోటపైనే ప్రారంభిస్తారు. సీఎం హోదాలో ఆయన తొలిసారి గోల్కొండపై త్రివర్ణ పతాకం ఎగురవేయనున్నారు. మిగతాది 2లో...





## సుప్రీంలో కవితకు దక్కని ఊరట

2లో.

**మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం నిరాకరణ**

**ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ**

**విచారణ ఆగస్ట్ 20కి వాయిదా**

## జీవో 33పై వివరణ ఇవ్వండి..

### ప్రభుత్వానికి హైకోర్టు ఆదేశం

హైదరాబాద్ ఆగస్టు 12, ప్రజావినికిడి: రాష్ట్ర వ్యాప్తంగా వైద్య కళాశాలల్లో మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్లకు స్థానికత వివాదం మళ్లీ హైకోర్టుకు చేరింది. స్థానికతకు సంబంధించి మెడికల్, డెంటల్ కోర్సుల అడ్మిషన్ల నిబంధనలను సవరిస్తూ జులై 19న ప్రభుత్వం జారీ చేసిన జీవోను సవాలు చేస్తూ పలువురు హైకోర్టును ఆశ్రయించారు. వీటిపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఆలోక్ అరాధే, జస్టిస్ జె.శ్రీనివాసరావులతో కూడిన ధర్మాసనం విచారణ చేపట్టింది. గతేడాది ఇదే హైకోర్టు వెలువరించిన తీర్పునకు విరుద్ధంగా ప్రభుత్వం నిబంధనలను సవరిస్తూ జీవో తీసుకువచ్చిందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టుకు వెల్లడించారు. ప్రస్తుత నిబంధన ప్రకారం




అడ్మిషన్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు తెలంగాణలో చదివి ఉండాలని నిబంధన తీసుకువచ్చారన్నారు. గతంలో 10వ తరగతి వరకు చదివి తల్లిదండ్రుల ఉద్యోగ,ఇతరత్రా ఇతర ప్రాంతాలకు వెల్లిన సంద ర్భాల్లో ఇక్కడ శాశ్వత నివాసానికి సంబంధించి ఎమ్మార్వో ధ్రువీకరణ పత్రం సమర్పించాలని ఈ హైకోర్టు తీర్పు వెలువరించిందన్నారు. దాని ప్రకారం గతేడాది అడ్మిషన్లు జరిగాయని వెల్లడించారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నిబంధనల సవరణ వల్ల స్థానికులకే తీవ్ర నష్టం వాటిల్లుతోందని పిటిషనర్ల తరపు న్యాయవాదులు కోర్టు వెల్లడి చేశారు. మెడికల్, డెంటల్ కోర్సుల్లో అడ్మిషన్ల నిమిత్తం దరఖాస్తు చేసుకోవడానికి మంగళవారం చివరి రోజు అని అత్యవసరంగా విచారణ చేపట్టాలని కోరారు. వాదనలను విన్న ధర్మాసనం ప్రతివాదుల వాదన వినకుండా ఉత్తర్వులు ఇవ్వలేమని పేర్కొంది. ప్రతివాదులైన వైద్యఆరోగ్యశాఖ ముఖ్యకార్యదర్శి, కాళోజీ నారాయణరావు యూనివర్సిటీ, ఎన్టీఏలకు నోటీసులు జారీ చేస్తూ విచారణను 14వ తేదీకి వాయిదా వేసింది. జీవో 33పై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది.

## చెరువులను ఆక్రమిస్తే చూస్తే ఊరుకోం



**ఎవరైనా సరే సిరీయస్ యాక్షన్ ఉంటుంది**

**ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో స్థలాలు కొనొద్దు**

**చెరువుల పరిరక్షణకు ప్రభుత్వం ప్రాధాన్యం**

**దురాక్రమణలపై దశలవారీగా చర్యలు**

**మొదటి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం**

**రెండో దశలో ఆక్రమించిన చోట నిర్మాణాలపై చర్యలు**

**బస్తీ వాసులకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పిస్తాం**

**మీడియాతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్**

2లో.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక



# బౌద్ధ స్థూపాల అభివృద్ధికి రోడ్ మ్యాప్



ఖమ్మం ఆగస్టు 12, ప్రజావినికిడి:
ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోని బౌద్ధ మహాస్థూపాన్ని అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దుతామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. నేలకొండపల్లిలోని భక్త రామదాసు ధ్యానమందిరం, బౌద్ధ మహాస్థూపాలను మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, ఎంపీ రఘురామిరెడ్డితో కలిసి ఆయన సోమవారం సందర్శించారు. స్థానిక బౌద్ధ మహాస్థూపం విశేషాలను పురావస్తు శాఖ, పర్యటక శాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు.
క్రీస్తుశకం రెండో శతాబ్దం నాటి ఈ స్థూపాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు వెంటనే రోడ్‌మ్యాప్ తయారు చేసి డీపీఆర్‌ను సమర్పించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధికారులను ఆదేశించారు. ఇప్పటికే అంతర్జాతీయ స్థాయి పర్యటకులను నేలకొండపల్లి ఆకర్షిస్తోందని, ఇంకా ఎక్కువ మంది ఈ కేంద్రాలను సందర్శించేలా వసతులు మెరుగుపరచాలని చెప్పారు. అనంతరం భక్తరామదాసు నివాస స్థలం, ధ్యాన మందిరాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఇక్కడ నూతనంగా నిర్మించనున్న ఆడిటోరియం నిర్మాణ పనులను మంత్రులు పరిశీలించారు.

# పంద్రాగస్ట్ వేడుకలకు గోల్కొండకోట ముస్తాబు



(మొదటి పేజీ తరువాయి)
అనంతరం అక్కడి నుంచి రాష్ట్ర ప్రజలనుద్దేశించి ప్రసంగిస్తారు. తెలంగాణ ఆవిర్భావం నుంచి 2023 స్వాతంత్ర్య వేడుకల వరకు మాజీ సీఎం కేసీఆరే గోల్కొండపై జెండా ఎగురవేసేవారు. కాగా.. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ తొలిసారి జెండా పండుగను ఘనంగా నిర్వహించేందుకు ఘనంగా ఏర్పాట్లు చేస్తోంది. ముఖ్యమంత్రి 8 నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమం, అభివృద్ధి ఫలాలు వివరిస్తూనే.. గత బీఆర్ఎస్ సర్కార్ వైఫల్యాలను ఎత్తిచూపుతూ ప్రసంగం సాగనుంది. ముఖ్యమంత్రి సహా, ప్రముఖులు గోల్కొండ కోటకు తరలిరానుండటంతో ఏర్పాట్లను సీఎస్ శాంతకుమారి సోమవారం పరిశీలించారు.
అమెరికా పర్యటన ముగించుకుని వచ్చి గోల్కొండలో ఏర్పాట్లను ఆమె పర్యవేక్షించారు. వర్షం కురిస్తే.. వేడుకలకు హాజరయ్యేవారు తడవకుండా వాటర్ ప్రూఫ్ టెంట్లు ఏర్పాటు చేయాలని ఆమె అధికారులను ఆదేశించారు. వీఐపీలు రానున్న నేపథ్యంలో ప్రజలకు అసౌకర్యం కలగకుండా బందోబస్తు, ట్రాఫిక్ ఏర్పాట్లు, పార్కింగ్ పై దృష్టి సారించాలని పోలీసులను ఆమె ఆదేశించారు. కాగా.. ఈ స్వాతంత్ర్య వేడుకల్లో తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ప్రత్యేక ఆకర్షణగా నిలవనున్నాయి. ఓ వైపు సీఎస్ ఆదేశాలతో అధికారులు పరుగులు పెడుతుంటే.. అదే స్థాయిలో గోల్కొండ కోట ముస్తాబవుతోంది. ఏటా రాష్ట్ర ప్రభుత్వం గోల్కొండలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తోంది. జెండా వందనం చేసేందుకు ముఖ్యమంత్రి, మంత్రులు రానున్న నేపథ్యంలో అనేక భద్రత ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రముఖుల ముందు నిర్వహించే పరేడ్‌కి సంబంధించి రిహార్సల్స్ కూడా జరుగుతున్నాయి. సాంస్కృతిక కార్యక్రమాలతోపాటు, ఈ పరేడ్ స్వాతంత్ర్య వేడుకల్లో ప్రధాన ఆకర్షణగా నిలవనుంది.

# హాస్టల్‌లో విద్యార్థి మృతి.. కుటుంబానికి కేటీఆర్ పరామర్శ



జగిత్యాల ఆగస్టు 12, ప్రజావినికిడి:
జగిత్యాల జిల్లాలోని పెద్దాపూర్ క్యాంపులోని గురుకుల పాఠశాలలో ఇటీవల పాముకాటుతో మృతి చెందిన విద్యార్థి అనిరుధ్ కుటుంబ సభ్యులను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. వారికి రూ.50 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులు చనిపోవటంపై కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎనిమిది నెలల్లో గురుకులాల్లో 36 మంది మృత్యువాత పడ్డారని చెప్పారు. గురుకుల పాఠశాలలో ఆలనా పాలనా చూసుకునే వారు కరవయ్యారని చెప్పారు. ఈ అంశాన్ని రాజకీయ కోణంలో చూడకుండా విద్యార్థులకు మంచి చేయాలని ప్రభుత్వానికి సూచించారు. బీఆర్ఎస్ తరఫున ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో అధ్యయన కమిటీ వేస్తున్నట్లు ప్రకటించారు. విద్యార్థుల తల్లితండ్రులకు గర్భశోకం మిగల్చవద్దని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురుకుల పాఠశాలలో చదివే పిల్లల బాధ్యత ప్రభుత్వానిదేనని, పిల్లలకు అందించే ఆహారంపై ప్రభుత్వం దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో బాసరలో విద్యార్థులకు భోజనంపై భరోసా కల్పించామని తెలిపారు. కాగా, సంక్షేమ హాస్టళ్లను జిల్లా కలెక్టర్లు, అధికారులు ఆకస్మికంగా సందర్శించి ఆహార నాణ్యతను పరిశీలించాలని సూచించారు. ఈ బాధాకరమైన పరిస్థితిని ప్రభుత్వం అర్థం చేసుకోని మేలు చేయాలని కోరుతున్నానని తెలిపారు.

# తెలంగాణలో హ్యుందాయ్ పెట్టుబడులు

సియోల్, ఆగస్టు 12, ప్రజావినికిడి:
దక్షిణ కొరియాకు చెందిన ప్రఖ్యాత ఆటోమోటివ్ దిగ్గజం హ్యుందాయ్ మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేసింది. మోటార్ కంపెనీ ప్రతినిధులతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. మెగా కారు టెస్టింగ్ సెంటర్ ఏర్పాటుకు ఆ సంస్థ సంసిద్ధత వ్యక్తం చేసింది. దీంట్లో ఆటోమేటివ్ టెస్ట్ ట్రాక్ సదుపాయంతో పాటు ఎలక్ట్రికల్ వాహనాలు సహా అత్యాధునిక టెస్ట్ కార్ల తయారీ సదుపాయం ఉండేలా ప్రణాళికలు రచిస్తోంది. హైదరాబాద్‌లో ఉన్న ఇంజినీరింగ్ కేంద్రాన్ని విస్తరించాలని హ్యుందాయ్ తెలిపింది. భారతీయ వినియోగదారుల కోసం బెంచ్‌మార్క్ ఉత్పత్తులు, సాంకేతికత అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని హ్యుందాయ్ ప్రతినిధులు సీఎం రేవంత్ రెడ్డి బృందానికి తెలిపారు. హ్యుందాయ్ మోటార్ కంపెనీ తన అనుబంధ సంస్థ హెచ్‌ఎంఐఈ ద్వారా తెలంగాణలో కార్ టెస్టింగ్ సదుపాయం నెలకొల్పేందుకు పెట్టుబడులు పెట్టేందుకు ప్రణాళిక చేస్తోందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. పారిశ్రామిక స్నేహపూర్వక విధానాలు, ప్రపంచ స్థాయి మౌలిక సదుపాయాలు, ఆటంకాలు లేని అనుమతుల వ్యవస్థతో తెలంగాణలో వ్యాపారం చేసేందుకు హెచ్‌ఎంఐఈ వంటి అత్యుత్తమ కంపెనీలు ముందుకు వస్తున్నాయన్నారు. ఇది ప్రత్యక్షంగా, పరోక్షంగానూ భారీగా ఉపాధి అవకాశాలు కల్పించేందుకు దోహదపడుతుందని తెలిపారు. పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా అమెరికాలో పర్యటించిన సీఎం రేవంత్ రెడ్డి బృందం ప్రస్తుతం కొరియాకు చేరుకొని అక్కడ పారిశ్రామికవేత్తలతో వరుస భేటీలు నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇకపోతే వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టేందుకు కొరియన్ సంస్థలు ఆసక్తి కనబరుస్తున్నాయి. కొరియా పర్యటనలో భాగంగా బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొన్న సీఎం రేవంత్ రెడ్డి.. వరంగల్ కాకతీయ మెగా టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులు పెట్టాలని కోరారు. టెక్స్‌టైల్ రంగం విస్తృతికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న కార్యాచరణ స్థానిక కంపెనీలతో పాటు ప్రపంచస్థాయి కంపెనీలకు అనుకూలంగా ఉందని సీఎం తెలిపారు. యంగాన్ కార్పొరేషన్, కొరియా ఫెడరేషన్ ఆఫ్ టెక్స్‌టైల్ ఇండస్ట్రీస్ సహా 25 అగ్రశ్రేణి టెక్స్‌టైల్ కంపెనీల అధినేతలు ఈ సమావేశంలో పాల్గొన్నారు. వరంగల్ టెక్స్‌టైల్ పార్కులో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను సీఎం రేవంత్‌రెడ్డి వారికి వివరించారు. సీఎం పిలుపునకు కొరియా టెక్స్‌టైల్ ఫెడరేషన్ సానుకూలంగా స్పందించింది. అంతకముందు కొరియాలోని అతిపెద్ద పారిశ్రామిక వ్యవస్థల్లో ఒకటైన ఎల్.ఎస్.గ్రూపు ఛైర్మన్‌తో సీఎం రేవంత్ సమావేశమయ్యారు. ప్రఖ్యాత ఎల్‌జీ గ్రూపు వ్యవస్థాపకులైన ఎల్.ఎస్. గ్రూపు కుటుంబాన్ని కలవడంతోనే కొరియా పర్యటన ప్రారంభం కావడంపై సీఎం హర్షం తెలిపారు. ఎలక్ట్రిక్ కేబుల్స్, బ్యాటరీల తయారీ, గ్యాస్, ఎనర్జీ తదితర రంగాల్లో పెట్టుబడుల విస్తరణకు ఎల్ఎస్ గ్రూపు ఆసక్తి కనబరుస్తోంది.సీఎం రేవంత్‌రెడ్డి అమెరికా పర్యటన ముగించుకున్నారు. పెట్టుబడులను ఆకర్షించేందుకు దక్షిణ కొరియాలోని సియోల్ చేరుకున్న ఆయన.. వివిధ సంస్థల ప్రతినిధులతో సమావేశమయ్యారు.. ఇందులో భాగంగా ఆయన ఎల్ఎస్ (ఎల్‌జీ) గ్రూప్ ఛైర్మన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రంలో విద్యుత్ కేబుల్, గ్యాస్, ఇంధన, బ్యాటరీల ఉత్పత్తిలో పెట్టుబడులపై చర్చించారు. త్వరలో తెలంగాణలో పర్యటించేందుకు ఎల్ఎస్ గ్రూప్ బృందం అంగీకరించింది. మరోవైపు కొరియా టెక్స్‌టైల్ పరిశ్రమ సమాఖ్యతో సీఎం రేవంత్‌రెడ్డి రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. వరంగల్ మెగా టెక్స్‌టైల్ పార్కుకు కొరియా పెట్టుబడులు వస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మరోవైపు ఎనిమిది రోజుల పాటు అమెరికాలో సీఎం జరిపిన పర్యటన విజయవంతమైందని తెలంగాణ ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. సీఎం నిర్వహించిన సమీక్ష సమావేశాల ఫలితంగా.. 19 కంపెనీల ప్రతినిధులు తెలంగాణలో రూ.31,532 కోట్ల పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చినట్లు పేర్కొంది. రాష్ట్ర ప్రతినిధి బృందం అమెరికాలో దాదాపు 50కి పైగా వాణిజ్య సంస్థలతో సమావేశమైందని, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, ఫార్మా, లైఫ్ సైన్సెస్, విద్యుత్ వాహనాలు, డేటా సెంటర్లు, ఐటీ, ఎలక్ట్రానిక్ రంగాల్లో పెట్టుబడులు పెట్టే దిశగా పలు సంస్థలు సంసిద్ధత వ్యక్తం చేశాయని తెలిపింది.

# చెరువులను ఆక్రమిస్తే చూస్తే ఉరుకోం

## మీడియాతో హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్

హైదరాబాద్ ఆగస్టు 12, ప్రజావినికిడి:
చెరువు ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్‌లో ఎవరూ స్థలాలు కొనుగోలు చేయవద్దని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ సూచించారు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేస్తే హైడ్రా చర్యలు తప్పవని హెచ్చరించారు. బఫర్ జోన్, ఎఫ్‌టీఎల్ పరిధిలో నిర్మాణాలు కట్టాలంటే భయపడే స్థితికి తీసుకొస్తామన్నారు. హైదరాబాద్‌లో సోమవారం మీడియాతో మాట్లాడారు.
జీహెచ్ఎంసీ పరిధిలో చెరువులు, కుంటలు అన్నీ కలిపి 400కుపైగా ఉన్నాయని చెప్పారు. నగరంలోని చెరువులను హైడ్రా ప్రధానంగా తీసుకుంటుందన్నారు. ఎన్ఆర్ఎస్సీ నివేదిక ప్రకారం 44 ఏండ్లలో చాలా చెరువులు కనుమరుగయ్యాయని వెల్లడించారు. చాలా చెరువులు 60 శాతం, కొన్ని 80 శాతం ఆక్రమణలకు గురయ్యాయని చెప్పారు.ఆక్రమణలను గుర్తిస్తున్నాం..చెరువుల పరిధిలోని ఆక్రమణలను గుర్తిస్తున్నామని హైడ్రా కమిషనర్ రంగనాథ్ చెప్పారు.
చెరువుల ఆక్రమణలను అడ్డుకోకపోతే హైదరాబాద్ భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుందన్ని తెలిపారు. త్వరలో హైడ్రాకు ప్రభుత్వం పెద్దఎత్తున సిబ్బందిని సమకూరుస్తుందని, ప్రత్యేక పోలీస్ స్టేషన్ కూడా ఉంటుందన్నారు. 2500 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో హైడ్రా పరిధి ఉందని తెలిపారు. ప్రజల నుంచి తమకు వందలాది ఫిర్యాదులు వస్తున్నాయని వెల్లడించారు.దురాక్రమణలపై దశలవారీగా చర్యలు..దశలవారీగా హైడ్రా పనిచేస్తుందన్నారు. మొదటి దశలో ఆక్రమణలను అడ్డుకోవడం హైడ్రా చేసే అని వివరించారు. రెండో దశలో ఆక్రమించి నిర్మించిన భవనాలపై చర్యలు, అనుమతుల నిరాకరణ ఉంటుందన్నారు.
మూడో దశలో చెరువుల పూడిక తీసి వాననీటిని మళ్లించి పునర్జీవనం కల్పిస్తామన్నారు. గొలుసుకట్టు చెరువులన్నింటిని పునరుద్ధరిస్తామని చెప్పారు. చెరువులకు నీటిని మళ్లించే నాలాలు పూడుకుపోయాయని తెలిపారు. అవకాశవాదం వల్ల గొలుకట్టు చెరువులన్నీ మాయమయ్యాయని వెల్లడించారు. చెరువుల పరిరక్షణకు అందరితో కలిసి మేథోమదనం చేస్తామన్నారు.
పార్కు స్థలాలు పరిరక్షించే కాలనీ సంఘాలను సమర్థిస్తామన్నారు. పార్కు స్థలాల్లో ఫెన్సింగ్ వేసేందుకు కాలనీ సంఘాలకు సహకరిస్తున్నామని తెలిపారు. బస్తీ వాసులు మెరుగైన జీవన ప్రమాణాలు పెరగాలన్నారు. ఇష్టారాజ్యంగా నిర్మాణాలు చేయొద్దు..నందగిరి హిల్స్ సొసైటీతో తమకు ఎలాంటి ఒప్పందం లేదన్నారు. చందానగర్‌లో గతేడాది బఫర్ జోన్‌లో నిర్మాణాలకు అనుమతులిచ్చారని తెలిపారు.

# సుప్రీంలో కవితకు దక్కని ఊరట

న్యూఢిల్లీ, ఆగస్టు 12, ప్రజావినికిడి:
సుప్రీంకోర్టులో కవితకు ఊరట దక్కలేదు. ఆమెకు మధ్యతంర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం తిరస్కరించింది. ఆమె బెయిల్ పిటిషన్‌పై సోమవారం విచారణ జరిగింది. కవిత పిటిషన్‌పై సుప్రీంకోర్టు పెద్ద ట్విస్ట్ ఇచ్చింది. ఈడీ, సీబీఐకి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. స్పందన తెలియజేయాలని కేంద్ర ఏజెన్సీలను కోర్టు కోరింది. తదుపరి విచారణను ఆగస్టు 20కి వాయిదా వేసింది. మధ్యంతర బెయిల్ ఇచ్చేందుకు సుప్రీం ధర్మాసనం నిరాకరించింది. ఈ కేసుపై జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ విశ్వనాథ్ ధర్మాసనం విచారణ జరిపింది.సీబీఐ, ఈడీ కేసులలో బెయిల్ ఇవ్వాలని కవిత పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీ హైకోర్టు తీర్పును కవిత సవాల్ చేశారు. మార్చి 15న కవితను ఈడీ అరెస్టు చేయగా.. ఏప్రిల్ 11న సీబీఐ అరెస్ట్ చేసింది. ఇక కవిత తరుపున న్యాయవాది ముకుల్ రోహత్గి వాదనలు వినిపించారు. 5 నెలల నుంచి ఆమె జైల్లో ఉన్నారు. 463 మంది సాక్షులను విచారించామని ధర్మాసనం పేర్కొంది. కాగా ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయి తిహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత బెయిల్‌పై ఆశలు పెట్టుకున్నారు. ఇప్పటికే కవితకు ట్రయల్ కోర్టు, ఢిల్లీ హై కోర్టు బెయిల్ నిరాకరించాయి. దీంతో ఆమె ఆశలన్నీ సుప్రీంకోర్టు పైనే పెట్టుకున్నారు. ఇవాళ తనకు బెయిల్ వస్తుందని ఆమె భావించినట్టు సమాచారం. తనపై ఈడీ, సీబీఐలు నమోదు చేసిన కేసుల్లో బెయిల్ ఇవ్వాలని కోరుతూ కవిత ఈ నెల 8న సుప్రీంకోర్టును ఆశ్రయించారు. తనకు బెయిల్ ఇవ్వడానికి నిరాకరిస్తూ ఢిల్లీ హైకోర్టు జూలై 1న ఇచ్చిన తీర్పును సవాల్ చేశారు. సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్(క్రిమినల్) దాఖలు చేశారు. అక్కడ కూడా వాయిదా పడింది. ఇక బెయిల్ కోసం మరో వారం పాటు కవిత వేచిచూ?డాల్సిన పరిస్థితి నెలకొంది. అప్పుడైనా బెయిల్ వస్తుందో రాదో వేచిచూడాల్సి ఉంది.
ప్రస్తుతం కవిత తీహార్ జైల్లో ఉన్నారు. ఆమెను బయటకు తీసుకొచ్చేందుకు ఆమె కుటుంబం తీవ్ర ప్రయత్నాలు చేస్తోంది. ఈ క్రమంలోనే ఆమె సోదరుడు, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీష్ రావు ఇటీవలే ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో వారిద్దరూ కవితకు బెయిల్ అంశంపై చర్చించారని జోరుగా ప్రచారం సాగింది. ఎన్నో ఆశలు పెట్టుకున్నప్పటికీ కోర్టులో నిరాశే ఎదురవ్వడం గమనార్హం.ఢిల్లీ హైకోర్టులో ఢిల్లీ మద్యం పాలసీ కేసులో దర్యాప్తు సంస్థలు దాఖలు చేసిన చార్జ్‌షీట్‌లో 50 మందిని నిందితులుగా పేర్కొన్నాయని... అందులో కవిత మాత్రమే మహిళ అని ఆమె తరుపు సీనియర్ న్యాయవాదులు గతంలో ఢిల్లీ హైకోర్టులో వాదించారు. మహిళలకు కొన్ని ప్రత్యేక వెసులుబాట్లను చట్టాలు కల్పించాయని తెలిపారు. వాటన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కవితకు బెయిల్ ఇవ్వాలన్నారు. ఈ నేపథ్యంలో దర్యాప్తు సంస్థల తీరును ఆమె తరుపు న్యాయవాది తప్పుబట్టారు. కవిత విషయంలో దర్యాప్తు సంస్థలు మొదటి నుంచీ చట్టాలను ఉల్లంఘిస్తూనే ఉన్నాయని.. అరెస్టు సమయంలో కనీస నిబంధనలు పాటించలేదని.. మహిళలకు ప్రత్యేక రక్షణలు ఉన్నాయని వాటి కింద కవితకు బెయిల్ ఇవ్వాలని కవిత తరఫున సీనియర్ న్యాయవాదులు వినిపించిన వాదనలను హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు.

# బంగ్లాదేశ్‌లో మైనార్టీ హిందువుల రక్షణ

## తక్షణ చర్యలు తీసుకోవాలన్న డిప్యూటి సిఎం పవన్



అమరావతి,ఆగస్టు 12, ప్రజావినికిడి:
బంగ్లాదేశ్ పరిస్థితులపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. బంగ్లాదేశ్ నుండి ఇటీవల చిత్రాలు హృదయ విదారకంగా ఉన్నాయన్నారు. బంగ్లాదేశ్ కమ్యూనిస్ట్ పార్టీ నాయకుడు ప్రదీప్ భౌమిక్‌ను పగటి వెలుగులో క్రూరంగా హ్యాకింగ్ చేయడం నుంచి హిందూ దేవాలయాలను (ఇస్కాన్ / కాళీ మాత దేవాలయం) ధ్వంసం చేయడం వరకు మైనారిటీలను దారుణంగా చంపడం, హిందూ మైనారిటీలపై క్రైస్తవులు, బౌద్ధులపై హింసను లక్ష్యంగా చేసుకోవడం వరకు,అహ్మదీయులు తీవ్ర ఆందోళనకు గురిచేస్తున్నారన్నారు. బంగ్లాదేశ్‌లో తక్షణ అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. శాంతి భద్రతలను పునరుద్ధరించాలని తాను భారతదేశంలోని బంగ్లాదేశ్ హైకమిషన్‌ను కోరుతున్నానన్నారు. బంగ్లాదేశ్‌లోని మైనారిటీలు, హిందువులందరికీ భద్రత, భద్రతతో పాటు స్థిరత్వం కోసం ప్రార్థిస్తున్నాను అంటూ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ట్వీట్ చేశారు. లండన్‌లోని పార్లమెంటు భవనం ఎదుట ఆందోళనకారులు బంగ్లాదేశ్ జెండా, కాగా, దేశంలో మైనారిటీలపై జరుగుతున్న దాడుల్ని బంగ్లాదేశ్ తాత్కాలిక నేత మొహమ్మద్ యూనస్ ఖండించారు. హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులను కాపాడవలసిందిగా యువతను కోరారు.

ప్రజా వినికిడి
మా అక్షరం-మీ ఆయుధం
తెలుగు దినపత్రిక
మంగళవారం13 ఆగష్టు 2024





# హర్ ఘర్ తిరంగా అభియాన్...

## రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి నందికొండ గీత రెడ్డి అధ్వర్యంలో బైక్ ర్యాలీ...!!



**ప్రజావినికిడి,(నాగోల్):** బీజేపీ రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు..హర్ ఘర్ తిరంగా అభియాన్ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజు ఒమిని హాస్పటల్ నుండి మన్సూరబాద్ సహారా వరకు రాష్ట్ర మహిళా మోర్చా కార్యదర్శి నందికొండ గీత రెడ్డి ఆధ్వర్యంలో మహిళ మోర్చా బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది.జాతీయ జెండా ఊపి ర్యాలిని ప్రారంభించిన రంగారెడ్డి అర్బన్ జిల్లా అధ్యక్షులు సామ రంగారెడ్డి నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్,ముఖ్య అతిధిగా రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు డా:శిల్ప రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జాతి ఐక్యత,సమగ్రత పట్ల నిబద్ధతతో గత కొన్ని సంవత్సరాలుగా దేశ ప్రజలందరితో పాటు పార్టీ కార్యకర్తలు దేశవ్యాప్తంగా వివిధ కార్యక్రమాల ద్వారా "హర్ ఘర్ తిరంగ" తిరంగ యాత్ర'ను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. త్రివర్ణ పతాకం గొప్పతనాన్ని ఇనుమడింప చేయడానికి "హర్ ఘర్ తిరంగ అభియన్" అనేది ప్రత్యేకమైన వేడుకగా మారిందని అలాగే ఇలాంటి ఒక మంచి కార్యక్రమం నిర్వహించినందుకు సంతోషకరంగా ఉందని మరియు హాజరైన ప్రతి ఒక్కరికి ఆమె ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో కలంశెట్టి లయ,నూకల పద్మ రెడ్డి,కెసి రెడ్డి పద్మ రెడ్డి,పోరెడ్డి కవిత చల్ల గీత రెడ్డి,కతా విజయ,మంగ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పంటరుణాల చెక్కులను అందజేసిన పిఏసిఎస్ చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్




ప్రజావినికిడి (శంషాబాద్):ఆగస్టు 12

రైతులకు పంట రుణాల చెక్కులను పి.ఎ.సి.ఎస్. చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్ అందజేశారు.శంషాబాద్ మండల కేంద్రం చిన్న గోల్కొండ పి.ఎ.సి.ఎస్. చైర్మన్ బొమ్మ దవనాకర్ గౌడ్ వివిధ గ్రామాలకు చెందిన రైతులకు 22 మంది రైతులకు సుమారు( 15, 85,000) రూపాయల పంట రుణాల చెక్కులు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్యాక్స్ డైరెక్టర్ మంచర్ల మోహన్ రావు,సీఈవో యాదయ్య సిబ్బంది సురేష్, మధుమతి, జగపతి బాబు చెక్కులు తీసుకున్న రైతులలో నవారి అనంతరెడ్డి నవారి శ్రీనివాస్ రెడ్డి,పి పద్మ, కమ్మరి పాండురంగ చారి,పి.శంకర్ శ్రీనివాస్ చారి తదితర రైతులకు చెక్కుల పంపిణీ చేయడం జరిగింది.

# గంజాయి సిగరెట్లు కు అడ్డా గా

## శ్రీ శివాంజనేయ స్వామి ఆలయం

: అర్ధరాత్రి ఆలయం వద్ద అసాంఘిక పనులు.. : తక్షణమే అధికారులు, పోలీసులు చర్యలు చేపట్టాలి..


**ప్రజావినికిడి(రాజేంద్రనగర్):ఆగస్టు 12,** రాజేంద్రనగర్ మైలర్ దేవుల పల్లి డివిజన్ పరిధిలోని భవాని కాలనీ స్ట్రీట్ నెంబర్ పోర్టులో శ్రీ శ్రీ శివాంజనేయ స్వామిదేవాలయం అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారిన ఎవరు పట్టించుకోవడంలేదని వాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.దేవాలయం వద్ద గంజాయి తాగడం, సిగరెట్లు తాగడం వంటి నీచమైన పనులు చేస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని భక్తుల ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.అర్ధరాత్రి దాటితే చాలు అమ్మాయిలతో అసాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని కాలనీ వాసులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాలనీవాసులు భక్తులు అధికారులకు పోలీసులకు ఫిర్యాదు చేసిన



పట్టించుకోవడం లేదని వాపోతున్నారు. దేవాలయం వద్ద అర్ధరాత్రి పూట బైక్లతో హల్చల్ చేస్తూ కాలనీ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తూ ఇష్టానుసారంగా చేస్తున్న ఎవరు పట్టించుకోవడంలేదని భక్తులు ఆందోళన చెందుతున్నారు. దేవాలయ శాఖ ధర్మాదాయ శాఖ పోలీస్ డిపార్ట్మెంట్ స్థానిక మున్సిపల్ అధికారులు స్థానిక కార్పొరేటర్ ప్రజా ప్రతినిధులు నిద్రపోతున్నారని స్థానిక ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇంత దారుణం జరుగుతున్న ఎవరు ఎందుకు స్పందించడం లేదు పట్టించుకోవడం లేదని పలు ధర్మదాయ సంఘాలు ప్రశ్నిస్తున్నాయి తక్షణమే దేవాలయానికి రక్షణ కల్పించి ఎలాంటి ఆ సాంఘిక కార్యక్రమాలు జరగకుండా చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు. లేని పక్షంలో కాలనీ ప్రజలే ధర్నా చేయడం జరుగుతుందని హెచ్చరించారు.

# ఆర్టీసీ దుకాణాల అద్దె గడువును పెంచండి..

### రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ కు షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ వినతి..



ప్రజావినికిడి,(షాద్ నగర్): రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ప్రభుత్వ ఆర్టీసీ బస్టాండ్ ఆవరణంలో గల దుకాణాల అద్దె గడువును పొడిగించాలని షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను కోరారు.ఆర్టీసీ దుకాణ సముదాయాలలో అద్దెకు ఉంటున్న చిరు వ్యాపారులను దృష్టిలో పెట్టుకొని వారికి గడువును ఇవ్వాలని మంత్రితో కోరగా దానిని పరిశీలించి న్యాయం చేస్తానని ఎమ్మెల్యే వీళ్ళపల్లి శంకర్ కు పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

# శంషాబాద్ మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి...

### 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభించిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్..

### మున్సిపల్ చైర్మన్ కులం సుష్మ మహేందర్ రెడ్డి.. మున్సిపల్ వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్..





ప్రజావినికిడి, (శంషాబాద్):ఆగస్టు 12, శంషాబాద్ మున్సిపాలిటీ ప్రతి కాలనీ అభివృద్ధికి కృషి చేస్తామని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపాలిటీలో 6వ వార్డులో సుమారు 20 నుంచి 25 లక్షల రూపాయలతో సీసీ రోడ్డు పనులను మున్సిపల్ చైర్మన్,వైస్ చైర్మన్,కౌన్సిలర్ తో కలిసి రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ,ప్రతి గ్రామాన్ని అని రంగాలను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేయడం జరుగుతుందని ప్రకాష్ గౌడ్ అన్నారు.పార్టీ పరిధిలో వాటిలో మౌలిక వసతులు కల్పిస్తూ సిసి రోడ్లు డ్రైనేజీ ఇలాంటి సమస్యలు లేకుండా కృషి చేయడం జరుగుతుందని ప్రకాష్ గౌడ్ అన్నారు.

# బీజేపీ అధిష్టానానికి కృతజ్ఞతలు..

## తెలంగాణ రాష్ట్ర బీజేపీ రజక సెల్ కన్వీనర్ గా ఎంపికైన మల్లేశ్వరపు రాజేశ్వరి..

**రాష్ట్ర బీజేపీ ఓ బి సిమోర్చా రాష్ట్ర అధ్యక్షులు శ్రీ ఆనంద్ గౌడ్ చేతుల మీదుగా అందుకున్న నియామక పత్రం..**




ప్రజావినికిడి,(మెట్టుగూడ):
సోమవారం రోజు తెలంగాణ రాష్ట్ర బీజేపీ ఓబీసీ రజక సెల్ కన్వీనర్ గా బీజేపీ రాష్ట్ర నాయకురాలు రజక యువనేత శ్రీమతి మల్లేశ్వరపు రాజేశ్వరి నిరాష్ట్ర బీజేపీ ఓబీసీ మోర్చా అద్యక్షులు గంధమల్ల ఆనంద్ గౌడ్ నియమించి నియామక పత్రం అందచేశారు.ఈ సందర్భంగా రాజేశ్వరి మాట్లాడుతూ, మొదటిసారిగా రజక మహిళగా నాకు అవకాశం ఇస్తు,నా పైన సంపూర్ణ విశ్వాసంతో రాష్ట్ర బీజేపీ అధినాయకత్వం నాకు రాష్ట్ర రజక సెల్ కన్వీనర్ గా బాధ్యతలు అప్పగించినందున బీజేపీ జాతీయ ఓబీసీ మోర్చా అద్యక్షులు కే.లక్మణ్ కు,రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు శ్రీ కిషన్ రెడ్డి కు రాష్ట్ర ఓబీసీ మోర్చా అద్యక్షులు శ్రీ ఆనంద్ గౌడ్ కు ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సంజయ్ గనాటే కు ధన్యవాదాలు తెలిపారు.అలాగే ఇటు బీజేపీకి అటు రజకులకు మద్య వారథిగా పనిచేస్తు రజక సమస్యల పరిష్కారం కోసం నావంతు కృషి చేస్తానన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రజక బీజేపీ నాయకులు జూపల్లి రాజశేఖర్,సర్వేశ్ లు పాల్గొన్నారు.

# గ్రామాల్లో ఆధ్యాత్మిక చింతన పెరగాలి..

## ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి..

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి బోరు మోటారు ఏర్పాటు..





ప్రజావినికిడి,(షాద్ నగర్): గ్రామాల్లో ప్రజల మధ్య ఆధ్యాత్మిక చింతన భావం పెరగాలని తద్వారా పల్లెల్లో ప్రశాంతత నెలకొంటుందని మహబూబ్ నగర్ ఎమ్మెల్సీ నాగర్ కుంట నవీన్ కుమార్ రెడ్డి అన్నారు.ఫరూక్ నగర్ మండలం రాసమల్ల గూడా గ్రామంలో గ్రామస్తుల అభ్యర్థన మేరకు శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయానికి బోరు,మోటారును సొంత ఖర్చులతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సోమవారం ఆలయ ప్రాంగణంలో బోరు మోటార్ ను ఎమ్మెల్సి నాగరకుంట నవీన్ కుమార్ రెడ్డి స్వయంగా ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు పెద్ద ఎత్తున ఎమ్మెల్సీని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రాసుమల్ల గూడ గ్రామ మాజీ సర్పంచ్ మాదవి రంగయ్య,మాజీ ఎంపిటిసి బిశ్వ క్రిష్ణ,మాజీ ఉప సర్పంచ్ యాదయ్య,ఫరూక్ నగర్ మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్,రాసుమల్ల గూడ గ్రామ బిఆర్ఎస్ ప్రెసిడెంట్ నాగభూషన్,మాజీ వార్డ్ మెంబెర్స్, మాజీ సింగల్ విండో డైరెక్టర్స్ బిఆర్ఎస్ నాయకులు,గ్రామ పెద్దలు,మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగల విజయ దండోరా ను విజయవంతం చేయాలి

## :దర్శనం జంగయ్య




ప్రజా వినికిడి ,(హైదరాబాద్):
ఎస్సీ వర్గీకరణ సాధించి ఢిల్లీ నుంచి మొదటిసారిగా హైదరాబాదులో అడుగుపెడుతున్న సామాజిక ఉద్యమ నేత మందకృష్ణ మాదిగ కు స్వాగతం పలికేందుకు నేడు 13న హైదరాబాదులో నిర్వహించే విజయ దండోరాను విజయవంతం చేయాలని మాదిగ జర్నలిస్టు ఫోరం (ఎంజేఎఫ్) రాష్ట్ర ఉపాధ్యక్షుడు దర్శనం జంగయ్య అన్నారు. సోమవారం అయన విలేకరులతో మాట్లాడుతూ,గత 30 ఏళ్లుగా దండోరా ఉద్యమం నిర్వహించి మాదిగల చిరకాల స్వప్నమైన ఎస్సీ వర్గీకరణను కృష్ణ మాదిగ సాధించారన్నారు. విజయోత్సవంతో హైదరాబాద్ నగరానికి తరలివస్తున్న వేళ గతంలో మునుపెన్నోడు జరిగిన విధంగా భవిష్యత్తులో మరో 10 ఏళ్లపాటు కూడ ఎవరు చేయలేని విధంగా స్వాగతం పలకాలని మాదిగలను కోరారు. హైదరాబాద్ కు తరలించే క్రమంలో ప్రతి మాదిగ జర్నలిస్టు కూడా క్రియాశీలక పాత్ర పోషించాలన్నారు. ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో ఉన్నమాదిగలు, కుటుంబ సభ్యులతో సహా రాష్ట్ర రాజధానికి తరలిరావాలని కోరారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును పాలకులు వెంటనే అమలు చేసేలా మాదిగల భారీ ప్రదర్శన ఉంటుందన్నారు.


# శంషాబాద్ రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి..

**శంషాబాద్ లో స్కూల్ బస్సు బీభత్సం.. : కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న శంషాబాద్ పోలీసులు..**

ప్రజావినికిడి, (శంషాబాద్):ఆగస్టు 12,
రాజేంద్రనగర్ నియోజకవర్గం శంషాబాద్ మున్సిపల్ లో సాతంరాయి వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందారు.శంషాబాద్ బెంగుళూరు హైవే పై స్కూల్ బస్సు బీభత్సం సృష్టించింది. సాతంరాయి వద్ద రోడ్డు క్రాస్ చేస్తున్న వ్యక్తిని ఢీ కొట్టింది.గాలిలోకి ఎగిరిపడి బస్సుపై పడి పాదచారుడు స్పాట్లోనే ప్రాణాలు విడిచాడు. బస్సుతో పాటు డ్రైవర్ ఎయిర్పోర్ట్ పోలీస్టేషన్ లో లొంగిపోయాడు. మితిమీరిన వేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తెలిపారు.స్థానికుల సమాచారం మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు.. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.








# రెండేళ్లలో ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ పనులను పూర్తి చేస్తాం


## :మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి..



ప్రజావినికిడి,(హైదరాబాద్):
నల్గొండ జిల్లాలోని ఫ్లోరైడ్ రక్కసిని కట్టడి చేయడంతోపాటు.. జిల్లాలో కరువుతో వ్యవసాయానికి దూరమైన 4 లక్షల ఎకరాలకు సాగునీరు.. హైదరాబాద్ నగర త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ఉద్దేశించిన ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ పనులను రాబోయే రెండెళ్లలో పూర్తిచేస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు.అమెరికా పర్యటనలో ఉన్న మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సోమవారం రోజు అమెరికాలోని ఒహయోలోని రాబిన్స్ టన్నెల్ బోరింగ్ మెషినరీ మ్యాన్ ఫ్యాక్చరింగ్ కంపెనీ సీఈఓ లాక్ హెూం తో కలిసి సందర్శించారు.ఈ సందర్భంగా టన్నెల్ తవ్వకానికి ఉపయోగించే అధునాతన నిర్మాణ మెషినరీని సీఈఓ లాక్ హెూం మంత్రికి చూపించి వాటి పనితీరు గురించి వివరించారు.అనంతరం లాక్ హెూం తో సమావేశమైన మంత్రి..టన్నెల్ తవ్వకానికి ఇబ్బందిగా మారిన బేరింగ్ తో పాటు ఇతర కటింగ్ స్పేర్ పార్ట్స్ ను వీలైనంత త్వరగా సమకూర్చాలని కోరారు.ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ పూర్తయితే 3 లక్షల ఎకరాలకు ఎలాంటి పంపింగ్ లేకుండా కేవలం గ్రావిటీ ద్వారా నీరు అందుతుందని.. మరియు ఉదయ సముద్రం లో భాగమైన బ్రహ్మణవెల్లంల ప్రాజెక్టు ద్వారా మరో లక్ష ఎకరాలకు పంపింగ్ ద్వారా సాగునీరు అందుతుందని. మొత్తంగా 4 లక్షల ఎకరాల భూములకు సాగునీటి సదుపాయం కలిగించే ఎస్.ఎల్.బీ.సీ టన్నెల్ పనులు.. బేరింగ్ తో పాటు ఇతర రిపేర్లతో ఆగిపోయాయని.. స్వయంగా ప్రభుత్వమే ప్రత్యేకంగా చొరవ తీసుకున్నందున బేరింగ్ తో పాటు ఇతర పరికరాలను వీలైనంత త్వరగా అందించాలని రాబిన్స్ కంపెనీ సీఈఓ లాక్ హెూమ్ ను మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోరారు.తవ్వకానికి అవసరమైన స్పేర్ పార్ట్స్ అందించడంలో ఆలస్యం జరుగుతున్న తరుణంలో స్వయంగా మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రంగంలోకి దిగి ప్రాజెక్టు పట్ల ప్రభుత్వానికి ఉన్న ప్రాధాన్యతను రాబిన్స్ కంపెనీ సీఈఓ లాక్ హెూమ్ కు వివరించారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు.. తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ ఛానెల్ ద్వారా ప్రాజెక్టు పనులకు బిల్లులు చెల్లింపులు చేసేలా నిర్ణయం తీసుకున్నందున బేరింగ్ తో పాటు ఇతర స్పేర్ పార్ట్స్ ను వీలైనంత త్వరగా సమకూరిస్తే..తక్షణం చెల్లింపులు చేసేలా ఆదేశాలు జారీ చేస్తామని ఆయన వివరించారు. గ్రీన్ ఛానెల్ అమల్లో ఉన్నందున పనులు జరిగిన 40 రోజుల్లనే చెల్లింపులు చేసే విధానం గురించి రాబిన్స్ కంపెనీ సీఈఓ లాక్ హెూంకు మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరించారు.మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వివరణతో పూర్తి సంతృప్తి వ్యక్తం చేసిన లాక్ హెూం ఎస్ ఎల్ బి సి టన్నెల్ నిర్మాణంలో ప్రధాన బేరింగ్ తో పాటు ఇతర కటింగ్ స్పేర్ పార్ట్స్ ను అందించేందుకు సంసిద్ధత వ్యక్తం చేశారు.మరో రెండు నెలల్లో 7 డయామీటర్లు కలిగిన బేరింగ్ తో పాటు ఇతర స్పేర్ పార్ట్స్ ను షిప్ ద్వారా చెన్నైకి చేర్చుతామని అక్కడి నుంచి పనులు జరుగుతున్న ప్రాంతానికి పంపిస్తామని చెప్పారని మంత్రి కోమటిరెడ్డి తెలిపారు.ఈ ప్రాజెక్టును బ్లాస్టింగ్ ప్రక్రియలో పూర్తి చేసే అవకాశం ఏమాత్రం లేకపోవడం..కేవలం టన్నెల్ బోరింగ్ ద్వారా మాత్రమే చేసే పరిస్థితులు ఉండటంతో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించి రాబిన్స్ కంపెనీతో చర్చలు జరిపి పనులను ముందుకు తీసుకెళ్తుందని మంత్రి ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డితో పాటు రాబిన్స్ కంపెనీ సీఈఓ లాక్ హెూమ్,సాగునీటి పారుదల శాఖ నల్గొండ సీఈ వి.అజయ్ కుమార్ జైప్రకాశ్ అసోసియేట్ కంపెనీ డైరెక్టర్ పంకజ్ గౌర్,రాబిన్స్ కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# శంషాబాద్ బస్టాండ్ సమీపంలో పోలీసుల తనిఖీలు..

**ఎ.సి.పి.ఆధ్వర్యంలో వందమంది పోలీసులతో ముమ్మరంగా తనిఖీలు.. అనుమానం ఉన్న పాన్ గుట్కా షాప్ లపై మెరుపు దాడులు..**




ప్రజావినికిడి, (శంషాబాద్):ఆగస్టు 12,
శంషాబాద్ బస్టాండ్ సమీపంలో ఆర్ జి ఐ పోలీసులు తనిఖీలు నిర్వహించారు.
ఎసిపి ఆధ్వర్యంలో వందమంది పోలీసులతో శంషాబాద్ బస్టాండ్ సమీపంలో ముమ్మరంగా తనిఖీలు నిర్వహించారు. శంషాబాద్ బస్టాండ్ సమీపంలో పాన్ షాప్, హెూటల్స్,ఇతర షాపులను ప్రతి ఒక్క షాప్ ను తనిఖీ చేశారు.తనిఖీ చేస్తున్న సందర్భంలో పాన్ షాప్ లో కొంత మంది వ్యక్తులను అదుపులోకి తీసుకోని పోలిస్ స్టేషన్ కు తరలించారు.హస్టల్లోని ఉన్న యువకులను తనీఖిలు నిర్వహించారు. సుమార్ 1 లక్ష ల గుట్కా పాన్ స్వాధీనం చేసుకున్నారు. శంషాబాద్ చెందిన యువకుడు 10 కెసులో ముద్దాయిగా ఉన్నాడు నాలుగురు వ్యక్తులను అదుపులోకి తిసుకోని అరెస్ట్ చెసిన ఆర్ జి ఐ పోలిసులు.





Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613

# కెసిఆర్ సంకల్పంతోనే సీతారామ పూర్తి

## కాంగ్రెస్ 7 నెలల్లోనే పూర్తి చేసినట్లు బిల్డప్ మండిపడ్డ మాజీమంత్రి హరీష్ రావు

హైదరాబాద్, ఆగస్టు 12, ప్రజావినికిడి:




సీతారామ ఎత్తిపోతల పథకం కేసీఆర్‌కు ఇష్టమైన ప్రాజెక్టు అని మాజీ మంత్రి, భారాస ఎమ్మెల్యే హరీశ్‌రావు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఖమ్మం జిల్లాకు కరవు బాధలు తీర్చాలని సీతారామ ప్రాజెక్టు కోసం సంకల్పం చేసింది కేసీఆర్ అని అన్నారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా దాన్ని నిర్మించాలనుకున్నారని చెప్పారు. '8 నెలల్లో సీతారామ ప్రాజెక్టును కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేసిందా? కాంగ్రెస్ నేతలు పరాన్న జీవులుగా ప్రవర్తిస్తున్నారు. వారి ప్రవర్తనతో ప్రజలు నవ్వుకుంటున్నారు. ఖమ్మం జిల్లాలో మంత్రులు పోటీపడి పర్యటనలు చేస్తున్నారు. మేము ఇచ్చిన ఉద్యోగాలు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిందని చెప్పుకొంటున్నారు. మేము చేసిన ప్రతి మంచి పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని చెప్పుకొంటున్నారు. కేసీఆర్ కాకుండా సీతారామ ప్రాజెక్టును వేరేవారు రూపకల్పన చేసి ఉంటే అంత బాగా ఉండేదా? కాంగ్రెస్ పాలనలో ఖమ్మం జిల్లాకు చుక్క నీరు కూడా ఇవ్వలేదు. కానీ, కేసీఆర్ ఈ జిల్లాలో రెండు పంటలు పండే విధంగా ప్రాజెక్టు రూపకల్పన చేశారు. వందేళ్ల అవసరాలను దృష్టిలో పెట్టుకొని ఈ ఆలోచన చేశారు. 8 ప్యాకేజీల్లో 5 భారాస ప్రభుత్వం చేసిందే. మరో 3 ప్యాకేజీల్లో 80 శాతం పనులు మేమే పూర్తి చేశాం' అని హరీశ్‌రావు తెలిపారు.

# బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్

## చేజారిన నకిరేకల్ మున్సిపాలిటీ

నల్లగొండ, ఆగస్టు 12, ప్రజావినికిడి:

నకిరేకల్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీకి మరో షాక్ తగిలింది. మున్సిపల్ పీఠంపై కాంగ్రెస్ పాగ వేసింది. నకిరేకల్ మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్ పై అవిశ్వాస తీర్మానం పెట్టారు. మొత్తం 20 మంది కౌన్సిలర్లు ఉండగా.. వారిలో 16 మంది అవిశ్వాస తీర్మానానికి మద్దతుగా నిలిచారు. మిగిలిన నలుగురు సభ్యులు ఈ అవిశ్వాస తీర్మానానికి హాజరు కాలేదు.


దీంతో అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో నకరేకల్ మున్సిపల్ చైర్మన్ పీఠాన్ని బీఆర్ఎస్ కోల్పోయింది. దీంతో నకిరేకల్ మున్సిపల్ పీఠం హస్తం పార్టీకి దక్కుతుంది. ఎమ్మెల్యే వేముల వీరేశం అవిశ్వాసంలో చక్రం తిప్పాడు. త్వరలోనే నకలిరేకల్ మున్సిపాలిటీలో కాంగ్రెస్ పార్టీ నుంచి కొత్త చైర్మన్ ఎన్నిక కానుంది.

# దివ్యాంగులపై అనుచిత వ్యాఖ్యలు

## స్మితా సబర్వాల్‌పై చర్యలు కోరుతూ పిల్

హైదరాబాద్, ఆగస్టు 12, ప్రజావినికిడి:

దివ్యాంగులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు గానూ ఐఏఎస్ స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని హైకోర్టులో పిల్ దాఖలైంది. సామాజికవేత్త వసుంధర పిటిషన్ దాఖలు చేశారు. స్మితా సబర్వాల్‌పై చర్యలు తీసుకోవాలని యూపీఎస్సీ చైర్మన్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో ఆమె కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు విచారించింది. అయితే.. ఈ సందర్భంగా కోర్టు కొన్ని కీలక ప్రశ్నలు సంధించింది. పిటిషనర్‌కు ఉన్న అర్హతను హైకోర్టు ప్రశ్నించింది. పిటిషనర్ ఒక వికలాంగులారని అడ్వకేట్ తెలిపారు. పూర్తి వివరాలతో అఫిడవిట్ సమర్పించాలని హైకోర్టు ఆదేశించింది. దివ్యాంగులు ఐఏఎస్‌లుగా పని చేయలేరంటూ అవమానించేలా సోషల్ మీడియాలో పోస్టు పెట్టిన సీనియర్ ఐఏఎస్



ఆఫీసర్ స్మితా సబర్వాల్ బహిరంగ క్షమాపణలు చెప్పాలని సీఎస్ బీ ఐఏఎస్ అకాడమీ చీఫ్, మాజీ ఐఏఎస్ మల్లవరపు బాలలత ఇటీవల డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. రాష్ట్ర ప్రభుత్వంలో కీలక పదవిలో ఉన్న ఒక ఐఏఎస్ ఆఫీసర్ ఇలాంటి పోస్టు పెట్టడం దారుణమని, ఆమెపై సీఎం రేవంత్ రెడ్డి, చీఫ్ సెక్రటరీ శాంతికుమారి తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. స్మితా సబర్వాల్ చేసిన వ్యాఖ్యలు వ్యక్తిగతమా లేక ప్రభుత్వ అభిప్రాయాలా అని ప్రశ్నించారు. రిజర్వేషన్లు కల్పిస్తున్న రాజ్యాంగాన్ని, సుప్రీంకోర్టు తీర్పులను కూడా ఆమె వ్యతిరేకిస్తున్నారా? అన్నది చెప్పాలన్నారు. దివ్యాంగులు ఎక్కువ సేపు పని చేయలేరంటూ వారి సామర్థ్యాన్ని నిర్ణయించడానికి స్మితకు ఏం అధికారం ఉందని ప్రశ్నించారు. ఏ అంశాల ప్రాతిపదికగా ఆమె ఈ నిర్ణయానికి వచ్చిందో చెప్పాలన్నారు.'స్మితా సబర్వాల్ కు, నాకు సివిల్స్ ఎగ్జామ్ పెట్టండి. ఎవరికి ఎక్కువ మార్కులు వస్తాయో చూద్దాం' అని బాలలత ఓపెన్ చాలెంజ్ చేశారు. 'సీఎం రేవంత్ రెడ్డి బాధ్యతలు చేపట్టగానే తొలి ఉద్యోగం ఒక దివ్యాంగురాలికి ఇచ్చారు. ఆమె సామర్థ్యాన్ని చూసి ఇచ్చారా లేదంటే ఊరికే ఇచ్చారా అన్నది సీఎం స్పందించి తెలియజేయాల్సిన అవసరం ఉన్నది' అని ఆమె కోరారు.

# రేవంత్‌పై సోషల్ మీడియాలో కారుకూతలు

## అమెరికా పర్యటనను తట్టుకోలేక పోతున్న బిజెపి -ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం

హైదరాబాద్, ఆగస్టు 12, ప్రజావినికిడి:

రాష్ట్రం కోసం చిత్తశుద్ధితో పని చేస్తున్న రేవంత్‌పై సోషల్ మీడియాలో కారుకూతలు కూస్తున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అమెరికా పర్యటన విజయవంతం కావడం బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారన్నారు. సోమవారం మీడియాతో మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి అమెరికాకు సరికొత్త తెలంగాణను పరిచయం చేశారన్నారు. పెట్టబడులకు తెలంగాణను స్వర్గంగా మార్చుతున్నారని అన్నారు. సూటు బూటు వేసుకొని దావోస్ వెళ్లిన కేటీఆర్ ఎన్ని కంపెనీలను తెలంగాణకు తెచ్చారని ప్రశ్నించారు. కేటీఆర్ ఏంవోయూ కుదుర్చుకున్న కంపెనీలన్నీ ఇతర రాష్ట్రాలకు వెళ్లిపోయాయన్నారు. ఒప్పందం చేసుకున్న కంపెనీలకు గత ప్రభుత్వం సరైన వసతులు కల్పించలేదని విమర్శించారు. రేవంత్



సక్సెస్ తక్కువ చేసి చూపించేందుకు బీఆర్ఎస్ సోషల్ మీడియా కష్టపడుతోందని వ్యాఖ్యలు చేశారు. బుర్రలేని వాళ్ళు కేటీఆర్ రాసిచ్చిన స్క్రిప్ట్ చదువుతున్నారన్నారు. అంగుళం భూమి కేటాయించకముందే మనీ లాండరింగ్ జరిగిందని ఆరోపించడం హాస్యాస్పదమన్నారు.

తప్పులు చేసి తీహార్ జైల్లో ఎవరున్నారో ప్రజలకు తెలుసన్నారు. కేటీఆర్ పదేండ్ల సూటు బూటు హడావిడికి రేవంత్ కేవలం 8 నెలల్లోనే సమాధానం చెప్పారని అన్నారు. ఒకవైపు ప్రభుత్వ ఉద్యోగాలు, మరోవైపు ప్రైవేట్ ఉద్యోగాల కల్పన చేస్తుంటే బీఆర్ఎస్ నేతలు తట్టుకోలేకపోతున్నారన్నారు.

తెలంగాణ అభివృద్దే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. మూడు సార్లు దావోస్ పోయి కంపెనీలు తెచ్చానన్న కేటీఆర్ దానిలో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలని డిమాండ్ చేశారు. 'విదేశీ పర్యటనల పేరుతో దుబాయి వెళ్లి సొంత బిల్డింగులు కొనుక్కున్న మీతో రేవంత్‌కుకి పోలికా?' అంటూ మండిపడ్డారు. కేటీఆర్ ఇచ్చిన స్క్రిప్ట్ చదివి దిగజారవద్దని బీఆర్ఎస్ నేతలకు సూచనలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాగే పనిచేస్తే వారి పని ఖతం అవుతుందని బీఆర్ఎస్ నేతలు భయపడుతున్నారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వ్యాఖ్యలు చేశారు.

# కోల్‌కతా హత్యాచార ఘటనపై దేశవ్యాప్త ఆందోళన

## ప్రభుత్వ తీరుపై మండిపడుతున్న ప్రజలు

**నిందితుడిలో ఏ కోశాన కానరాని పశ్చాత్తాపం**

**ఉరితీసుకున్నా ఫర్వాలేదంటూ తలబిరుసు సమాధానం**




కోల్‌కతా,ఆగస్టు 12, ప్రజావినికిడి:

కోల్‌కతాలో జూనియర్ వైద్యురాలిపై హత్యాచార ఘటన దేశవ్యాప్తంగా కుదిపేస్తోంది. నిందితుడిని కఠినంగా శిక్షించాలంటూ నిరసనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఈ కేసులో సంచలన విషయాలను పోలీసులు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడి గురించి పోలీసులు వివరాలు తెలిపారు. కోల్‌కతాలోని ఆర్జీకార్ మెడికల్ కళాశాలలో నిందితుడు వైద్యురాలిపై అత్యాచారానికి పాల్పడి, హత్య చేసిన అనంతరం తాను ఉండే ప్రాంతానికి తిరిగొచ్చి హాయిగా నిద్రపోయినట్లు పోలీసులు తెలిపారు. ఆ తర్వాత ఉదయం సాక్ష్యాలను చెరిపివేయడానికి తన దుస్తులపై ఉన్న రక్తపు మరకలను తుడిచి పెట్టేందుకు ఉతుక్కున్నాడని చెప్పారు. అయితే.. అతడి బూట్లపై ఉన్న రక్తపు మరకల ఆధారంగా నిందితుడిని గుర్తించినట్లు తెలిపారు. పౌర వాలంటీర్ అయిన నిందితుడికి ఈ ఆస్పత్రితో ఎలాంటి సంబంధం లేదని.. అప్పుడప్పుడు ఇక్కడికి వస్తాడని విచారణలో తేలినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన అనంతరం సిటీ పోలీసు కమిషనర్ వినీత్ గోయల్ మెడికల్ కళాశాలను రెండో రోజు పరిశీలించారు. నిరసనకు దిగిన వైద్యులతో సమావేశమయ్యారు. విచారణ పారదర్శకంగా జరుగుతోందని.. ఈ కేసులో ఎలాంటి వదంతులను వ్యాపింపజేయవద్దని కోరారు. ఈ కేసులో ఇంకెవరి ప్రమేయమైనా ఉందా..? అన్న ప్రశ్నకు స్పందిస్తూ.. ఇప్పటి వరకూ అలాంటి ఆధారాలు లభించలేదని.. బాధితురాలి తుది పోస్టుమార్టమ్ నివేదిక కోసం ఎదురుచూస్తున్నామని తెలిపారు. తమ దర్యాప్తులో లభించిన ఆధారాలతో నివేదికను పోల్చి చూడాల్సి ఉంటుందని వెల్లడించారు. ప్రాథమిక పోస్ట్‌మార్టమ్ నివేదిక ప్రకారం.. బాధితురాలి కళ్లు, నోరు, అంతర్గత అవయవాల నుంచి రక్తస్రావం చోటుచేసుకున్నట్లు తెలుస్తోంది. ఇతర భాగాల్లో కూడా గాయాలు ఉన్నట్లు తేలింది. అయితే.. వైద్యురాలిని మొదట హత్య చేసి.. ఆ తర్వాత నిందితుడు అత్యాచారానికి పాల్పడి ఉంటాడని మరో పోలీసు అధికారి వెల్లడించారు. గురువారం రాత్రి నుంచి శుక్రవారం ఉదయం వరకూ పనిచేసిన సిబ్బందిని విచారించినట్లు.. సీసీ టీవీ దృశ్యాలను పరిశీలించినట్లు తెలిపారు. ఈ ఘటనకు సంబంధించి సీన్ రీకన్‌స్ట్రక్షన్ చేపట్టినట్లు వివరించారు. నిరసనకు దిగిన జూనియర్ డాక్టర్లతో చర్చలు చేపట్టామని.. వారి డిమాండ్ మేరకు ఓ పోలిస్ అధికారిపై చర్యలు తీసుకున్నట్లు పోలీసు కమిషనర్ వెల్లడించారు. ఈ కేసు విషయంలో పోలీసులు ఎలాంటి విషయాలను దాచడం లేదని తెలిపారు. మరోవైపు జూనియర్ వైద్యులు తమ డిమాండ్లు పూర్తిగా నెరవేరే వరకూ నిరసనను కొనసాగిస్తామని తేల్చిచెప్పారు.నిందితుడు సంజయ్ రాయ్ దర్యాప్తు సమయంలో ఎటువంటి పశ్చాత్తాపం వ్యక్తం చేయకపోగా.. తనను ఉరి తీయాలనుకుంటే తీసుకోవాలంటూ.. ఎదురుచెప్పినట్లు పోలీసులు చెబుతున్నారు. అతడి ఫోన్ నిండా అశ్లీల వీడియోలు ఉన్నట్లు తెలుస్తోంది. అతడికి ఇప్పటికే నాలుగు పెళ్లిళ్లు జరిగినట్లు సమాచారం. ఈ ఘటన చోటుచేసుకునే ముందు మృతురాలి గురించి పలు విషయాలను తోటి సిబ్బంది తెలిపారు. గురువారం రాత్రి విధుల్లోకి వచ్చిన ఆమె.. ఒలింపిక్స్ పోటీలను వీక్షించినట్లు చెప్పారు. ఈ ఘటన చోటుచేసుకోవడానికి కొన్ని గంటల ముందు నీరజ్ చోప్రా జావెలిన్ త్రో ఫైనల్‌ను ఆమె వీక్షించినట్లు తెలిపారు. తన తోటి సిబ్బందితో కలిసి డిన్నర్ చేసి.. ఆ తర్వాత తల్లికి ఫోన్ చేసి మాట్లాడినట్లు వివరించారు. ఆ తర్వాత ఆమె సెమినార్ హాల్‌లో చదువుకునేందుకు వెళ్లిపోయిందని పేర్కొన్నారు. మరోవైపు ఈ కేసు రాజకీయ రంగు పులుము కోవడంతో ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి మమతా బెనర్జీ కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఆదివారం లోగా కోల్‌కతా పోలీసులు కేసును పరిష్కరించలేకపోతే.. దీన్ని సీబీఐకి అప్పగిస్తామన్నారు. ఈ ఘటనపై ప్రతిపక్ష భాజపా నుంచి తీవ్ర విమర్శలు ఎదురవుతున్న వేళ దీదీ ఈ వ్యాఖ్యలు చేశారు.

# మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాస్ రావు వీఆర్ఎస్ అభ్యర్థనకు అంగీకరించిన ప్రభుత్వం


హైదరాబాద్, ఆగస్టు 12, ప్రజావినికిడి:



మాజీ హెల్త్ డైరెక్టర్ డాక్టర్ గడల శ్రీనివాస్ రావు వీఆర్ఎస్‌ను ప్రభుత్వం ఆమోదించింది. ఈ మేరకు హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ నెల 8న ఇచ్చిన ఉత్తర్వులు సోమవారం వెలుగులోకి వచ్చాయి. శ్రీనివాస్ రావు వీఆర్ఎస్ ఆమోదానికి సంబంధించిన ఉత్తర్వులు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. మాజీ డీపీహెచ్ గడల శ్రీనివాసరావును ప్రభుత్వం జులై 27న బదిలీ చేసిన సంగతి తెలిసిందే. పబ్లిక్ హెల్త్ విభాగంలో జాయింట్ డైరెక్టర్ క్యాడర్‌లో ఉన్న ఆయనను మహబూబాబాద్ అడిషినల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్ (ఏడీపీహెచ్‌వో)గా నియమించింది. మరో ముగ్గురు ఏడీపీహెచ్‌వోలను కూడా బదిలీ చేస్తూ హెల్త్ సెక్రటరీ క్రిస్టినా చొంగ్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గత నెల 27న మహబూబాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ట్ పబ్లిక్ హెల్త్ ఆఫీసర్‌గా గడల శ్రీనివాస్ రావును ప్రభుత్వం నియమించింది. కానీ ఆయన లాంగ్ లీవ్‌లో ఉండడంతో జాయిన్ అవ్వలేదు. ఇన్‌ఛార్జి డీహెచ్ పోస్టు నుంచి తప్పుకున్నాక ఆయన లాంగ్ లీవ్‌లోనే ఉన్నారు. గడల శ్రీనివాసరావు వీఆర్ఎస్‌కు రెండుసార్లు దరఖాస్తు చేయగా, తాజాగా ఆయన వీఆర్ఎస్‌ను ఆమోదిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

# న్యాయశాస్త్రంలో హైదరాబాద్ నల్సార్ 3వ ర్యాంక్

హైదరాబాద్,
ఆగస్టు 12, ప్రజావినికిడి:




కీలకమైన న్యాయశాస్త్రం సంబంధిత విభాగంలో హైదరాబాద్ శివార్లలోని నల్సార్ యూనివర్శిటీ కి ఈసారి మూడో ర్యాంక్ వచ్చింది. మొదటి స్థానంలో బెంగళూరులోని నేషనల్ స్కూల్ ఆఫ్ ఇండియా యూనివర్శిటీ, రెండోస్థానంలో నేషనల్ యూనివర్శిటా ఢిల్లీలు నిలిచాయని మంత్రి వెలువరించిన ప్రకటనలో వెల్లడైంది.ఆర్కిటెక్చర్‌లో ఐఐటి రూర్కే నెంబర్ వన్ అయింది. రెండో స్థానంలో ఐఐటి ఖరగ్‌పూర్ తరువాతి స్థానంలో ఎన్ఐటి కాలికట్ నిలిచాయి. మెడికల్ కాలేజీలలో ఎయిమ్స్, పిజిఐఎంఇ చండీగఢ్, సిఎంసి వెల్లూరులు వరుసగా ర్యాంకులు తెచ్చుకున్నాయి. డెంటల్ కాలేజీల్లో సవితా ఇనిస్టూట్ ఆఫ్ మెడికల్ టెక్నికల్ సైన్సెస్ చెన్నై టాప్‌గా ఉంది. అగ్రికల్చర్ విద్యావిషయానికి వస్తే ఢిల్లీలోని ఇండియన్ అగ్రికల్చరల్ రిసర్చ్ ఇనిస్టూట్ టాప్ అయింది.





# కంగువ ట్రైలర్ విడుదల

కోలీవుడ్ స్టార్ హీరో సూర్య నటిస్తోన్న పీరియాడిక్ యాక్షన్ డ్రామా ప్రాజెక్ట్ కంగువ. సూర్య 42వ ప్రాజెక్ట్‌గా వస్తోన్న ఈ మూవీకి శివ దర్శకత్వం వహిస్తున్నాడు. మూవీ లవర్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న కంగువ ట్రైలర్ రానే వచ్చింది. మేకర్స్ నేడు ట్రైలర్‌ను లాంచ్ చేశారు. ఓ రహస్యమైన ద్వీపంలో గిరిజనులందరినీ నియంత్రించేందుకు క్రూరమైన అధిరన్, అతని గ్యాంగ్ దురాగతాలతో మొదలైంది.బాబీ డియోల్‌ను మునుపెన్నడూ చూడని అవతార్‌లో శక్తివంతమైన పాత్రలో కనిపిస్తుండగా.. అతడి గ్యాంగ్ నుంచి అమాయక ప్రజలను రక్షించేందుకు సూర్య ఎంట్రీ ఇచ్చే సన్నివేశాలు రోమాలు నిక్కపొడుచుకునేలా సాగుతూ సినిమాపై అంచనాలు అమాంతం పెంచేస్తున్నాయి. కంగువలో బాలీవుడ్ భామ దిశాపటానీ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోండగా.. బాబీ డియోల్ ఉధిరన్ పాత్రలో నటిస్తున్నాడు. కంగువ రెండు పార్టులుగా రాబోతుండగా.. కంగువ పార్టు 1 ప్రపంచవ్యాప్తంగా అక్టోబర్ 10న గ్రాండ్‌గా విడుదల కానుంది. ఇప్పటికే లాంచ్ చేసిన కంగువ గ్లింప్స్ వీడియో, పోస్టర్లు సినిమాపై సూపర్ హైప్ క్రియేట్ చేస్తున్నాయి. ఈ చిత్రాన్ని స్టూడియో గ్రీన్-యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్నాయి. ఈ మూవీకి రాక్ స్టార్ దేవీ శ్రీ ప్రసాద్ మ్యూజిక్, బ్యాక్ గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ చిత్రాన్ని నైజాం ఏరియాలో పాపులర్ టాలీవుడ్ ప్రొడక్షన్ హౌస్ మైత్రీ మూవీ మేకర్స్ విడుదల చేస్తోంది.

# నాని - శ్రీకాంత్.. గట్టిగానే ప్లాన్



నేచురల్ స్టార్ నాని, 'దసరా' ఫేమ్ శ్రీకాంత్ ఓదెల కలయికలో ఒక భారీ సినిమా రాబోతుందనే వార్త సినీ వర్గాల్లో హాట్ టాపిక్ అయింది. ఈ సినిమా నాని కెరీర్‌లోనే భారీ బడ్జెట్ చిత్రం గా నిలవనుందని, ఏకంగా రూ.100 కోట్లతో ఈ సినిమాను నిర్మించేందుకు మేకర్స్ రెడీ అయ్యారని టాక్ వినిపిస్తోంది. దీంతో సినిమా పై రూమర్లు విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. ఇప్పటికే ఈ సినిమాపై పలు ఆసక్తికర విషయాలు బయటకు వస్తుండగా, తాజాగా నాని పాత్ర పై ఒక ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ లీకైంది. నాని ఈ చిత్రంలో డ్యూయెల్ రోల్ లో కనిపించబోతున్నారని, ఆ రెండు పాత్రల్లో ఒక పాత్ర చాలా భిన్నంగా ఉంటుందని సమాచారం. పైగా, ఈ పాత్రలో నాని లుక్ కూడా చాలా కొత్తగా ఉండబోతోందని చెబుతున్నారు. నాని ఈ పాత్ర కోసం ఒక న్యూ మేకోవర్ ను ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమా కథ 80వ దశకంలో సాగే నేపథ్యంలో ఉండనుందని సమాచారం. శ్రీకాంత్ ఓదెల, నాని కోసం ప్రత్యేకంగా ఈ కథను రాసారని, ఇందులో నిజమైన నాయకుడికి ఐడెంటిటీ అవసరం లేదనే స్లోగన్ పై ఫోకస్ చేశారని సినీ వర్గాలు చెబుతున్నాయి. కథలో చాలా వేరియేషన్స్ ఉంటాయని కూడా తెలుస్తోంది, అలాగే ఈ చిత్రంలో నాని కొత్తగా కనిపించబోతున్న ఈ లుక్ పై ఫ్యాన్స్ భారీ అంచనాలతో ఉన్నారు. ఈ చిత్రం పై రోజుకో కొత్త రూమర్ వస్తున్నా, మేకర్స్ మాత్రం దీనిపై స్పందించడానికి ఆసక్తి చూపడం లేదు. దీనితో మరిన్ని వివరాలు తెలియాలంటే కాస్త ఆగాల్సిందే. నాని కొత్త మేకోవర్, డ్యూయెల్ రోల్ లో ఆయన నటన ఈ సినిమాకు ఎలాంటి ప్లస్ అవుతుందో చూడాలి. ఇక మరోవైపు నాని నటించిన సరిపోదా శనివారం సినిమా విడుదలకు సిద్ధమైన విషయం తెలిసిందే. ఈ సినిమా ఆగస్టు 29వ తేదీన గ్రాండ్ గా విడుదల కాబోతోంది యువదర్శకుడు వివేక్ ఆత్రేయ డైరెక్ట్ చేసిన ఈ సినిమాను దానయ్య నిర్మించారు ఇప్పటికే సినిమాకు సంబంధించిన సాంగ్స్ టీజర్ పోస్టర్లు అన్నీ కూడా పాజిటివ్ వైబ్రేషన్స్ క్రియేట్ చేస్తున్నాయి. చిత్ర యూనిట్ సభ్యులు కూడా వరుస ఇంటర్వ్యూలతో సినిమాపై మంచి అంచనాలను క్రియేట్ చేస్తున్నారు. ఇంతకుముందు వివేక్ నాని కాంబినేషన్లో వచ్చిన 'అంటే సుందరానికి' సినిమా మంచి టాక్ సొంతం చేసుకున్నప్పటికీ బాక్సాఫీస్ వద్ద పూర్తిస్థాయిలో సక్సెస్ కాలేక పోయింది. ఇక ఈసారి మాత్రం ఈ కాంబినేషన్ సాలిడ్ సక్సెస్ అందుకోవాలి అని ఫిక్స్ అయింది. మరి బాక్సాఫీస్ వద్ద ప్రేక్షకులు ఈ సినిమాకు ఎలాంటి ఫలితాన్ని అందిస్తారో చూడాలి.



# పూజా హెగ్డే.. సగం చొక్కాలో వయ్యారంగా..

సినీ ప్రపంచంలో స్టార్ హీరోయిన్స్ నిత్యం కొత్తగా స్టిల్స్ ఇస్తూ, స్టైలిష్ లుక్స్ తో అభిమానులను ఆకట్టుకుంటారు. అందులో పూజా హెగ్డే కూడా ఒకరు. 'ముకుంద'తో తెలుగు తెరకు పరిచయమైన ఈ బ్యూటీ, 'దువ్వాడ జగన్నాధం'తో పాటు పలు భారీ చిత్రాల్లో నటించి, స్టార్ హీరోయిన్‌గా మొన్నటివరకు బాగానే కొనసాగింది. అయితే, ఇటీవల బాలీవుడ్ లో తన సత్తా చాటాలని ప్రయత్నించినా, 'కిసీ కా భాయ్ కిసీ కా జాన్' వంటి భారీ ప్రాజెక్ట్‌లు నిరాశపరచడంతో, పూజకు కొన్ని అనుకున్న అవకాశాలు చేజారిపోయాయి. తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా 'రాధే శ్యామ్' మరియు 'ఆచార్య' వంటి చిత్రాలు నిరాశపరిచాయి. అయితే, తన కెరీర్ లో వచ్చిన ఈ ఆటుపోట్లను పూజా ఒత్తిడిగా మార్చుకోకుండా, కొత్త ప్రాజెక్ట్‌ల కోసం ప్రయత్నిస్తోంది. %సూశ్రీంశీ =ఝు౧% - నాగ్ అశ్విన్ మరో ప్రాజెక్ట్.. ఏంటీ ట్విస్ట్.. ఇదిలా ఉండగా, సోషల్ మీడియాలో మాత్రం పూజా హాట్ టాపిక్ గా మారింది. తన ఇన్‌స్టాగ్రామ్ అకౌంట్ ద్వారా పూజా నిత్యం అభిమానులతో టచ్‌లో ఉంటూ, ట్రెడిషనల్ లుక్స్ తో పాటు, మోడ్రన్ అవుట్‌ఫిట్స్‌లో స్టన్నింగ్ ఫోటోలను పోస్ట్ చేస్తూ, ఎప్పటికప్పుడు ట్రెండింగ్‌లో నిలుస్తోంది. తాజాగా పూజా హెగ్డే తన ఇన్‌స్టాగ్రామ్ లో చిరిగినట్లు ఉన్న ఒక చొక్కాతో పోజులు ఇచ్చింది. డిఫరెంట్ గా ఉన్న ఆ ఫోటోలు షేర్ చేయగా, అభిమానులు ఆమె లుక్‌పై మంత్ర ముగ్ధులైపోయారు. వయ్యారంగా నిలబడడంతో ఆమె అందాన్ని మరింత పెంచేసింది. పూజా హెగ్డేని ఈ ఈ స్టైలిష్ లుక్ లో చూసి, నెటిజన్లు పాజిటివ్ గా రియాక్ట్ అవుతున్నారు. ఇక ఈ బ్యూటీ సినిమాల విషయానికి వస్తే చివరగా తెలుగులో అయితే ఆచార్య సినిమాలో కనిపించింది. ఆ తర్వాత అనిల్ రావిపూడి %ఖీ%3 సినిమాలో స్పెషల్ సాంగ్ చేసినప్పటికీ కూడా పెద్దగా గుర్తింపు రాలేదు. ఇక ప్రస్తుతం తమిళంలో సూర్యతో ఒక సినిమా చేస్తోంది. కార్తీక్ సుబ్బరాజ్ ఆ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నాడు. అలాగే బాలీవుడ్లో షాహిద్ కపూర్ తో కూడా ఒక సినిమా చేస్తోంది. మరి ఈ రెండు సినిమాలు అమ్మడికి ఎలాంటి ఫలితాన్ని అందిస్తాయో చూడాలి.




# దేవర.. భైరా వస్తున్నాడు!

యంగ్ టైగర్ ఎన్టీఆర్, కొరటాల శివ కాంబినేషన్‌లో రాబోతున్న "దేవర" సినిమాపై ప్రేక్షకుల్లో అంచనాలు ఏ రేంజ్ లో ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనవసరం లేదు. ఈ సినిమా రెండు భాగాలుగా విడుదల కానుండగా, బాలీవుడ్ నటుడు సైఫ్ అలీ ఖాన్ ప్రతినాయకుడి పాత్రలో నటిస్తున్నారు. ఇదివరకే సైఫ్ లుక్ విడుదల చేయగా, ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుంది. %సాణఎజు=౨×సాజువీజుచీ% సినిమాకు భారీ స్థాయిలో కలెక్షన్స్ రావాలి అంటే తప్పకుండా పాన్ ఇండియా రేంజ్ లో క్లిక్కవ్వాలి. ముఖ్యంగా హిందీ బెల్ట్ లో మంచి డిమాండ్ రావాలి. ఎన్టీఆర్ %===% తో నార్త్ లో క్రేజ్ అందుకున్నప్పటికి అప్పుడు రాజమౌళి క్రేజ్ ఎక్కువగా యూజ్ అయ్యింది. ఇక ఇప్పుడు తారక్ సోలోగా తన స్టామినా నిరూపించుకోవాల్సిన అవసరం ఉంది. ఇక సైఫ్ అలీ ఖాన్ ద్వారా కూడా హిందీలో హైప్ పెంచేందుకు ఒక స్పెస్ అయితే ఉంది. ఇక నార్త్ ఆడియెన్స్ ను టార్గెట్ చేస్తు రిలీజ్ చేయబోయే రాబోయే అప్డేట్స్ చాలా కీలకంగా ఉండనున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే ఆగస్టు 15న సైఫ్ అలీ ఖాన్ పుట్టినరోజు సందర్భంగా, సినిమా యూనిట్ ఆయనకు సంబంధించిన ఓ అత్యంత క్రూరంగా ఉండే ఇంట్రో గ్లింప్స్‌ను విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నట్టు సమాచారం. ఈ వీడియోలో సైఫ్ పాత్ర ఎంత పవర్‌ఫుల్‌గా ఉంటుందని తెలుస్తోంది. సైఫ్ ఇందులో భైర అనే పాత్రలో నటిస్తున్నారు. అతనికి దేవర పాత్రకు ఒక ఎమోషనల్ కనెక్షన్ కూడా ఉంటుందట. ఈసారి కట్టుదిట్టమైన స్క్రీన్ ప్లే తో కొరటాల మంచి యాక్షన్ డోస్ ను ప్రిపేర్ చేస్తున్నట్లు తెలుస్తోంది. కొరటాల అసలు బలం ఆయన సినిమాలో పాత్రలే. ఇక వాటిలో ఉంటే కనెక్షన్ ను ఆయన పర్ఫెక్ట్ గా హైలెట్ చేయగలరు అని రుజువు చేశారు. ప్రస్తుతం సినిమా షూటింగ్ చివరి దశకు చేరుకుంది. ఆయుధ పూజ సాంగ్ చిత్రీకరణ జరుగుతుండగా త్వరలోనే అప్డేట్ ఇవ్వాలని మరోవైపు మేకర్స్ ప్రణాళికలు రచిస్తున్నారు. అలాగే జెట్ స్పీడ్ లోనే మరో మాస్ సాంగ్‌ను కూడా చిత్రీకరించనున్నారు. సినిమా షూటింగ్ పూర్తి కాగానే, పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో మరింత బిజీ కానున్నారు. ఈ సినిమాతో జాన్వీ కపూర్ తెలుగులో ఎంట్రీ ఇస్తోంది. ఇక "దేవర" మొదటి భాగం భారీ స్థాయిలో సెప్టెంబర్ 27న ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానుంది.

# నిర్మాత నీహారికకు మహేశ్‌బాబు అభినందనలు

ఇటీవల థియేటర్లలో విడుదలై మంచి పాజిటివ్ టాక్ తెచ్చుకున్న చిత్రం 'కమిటీ కుర్రోళ్ళు'మౌత్ టాక్ బాగా వస్తుండడంతో బాక్సాఫీస్ దగ్గర మంచి వసూళ్లను రాబట్టుకుంటోంది. మంచి ఫ్యామిలీ స్టోరీతో కుటుంబ ప్రేక్షకులను, యవతను బాగా ఆకట్టుకున్న ఈ చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్ టాక్‌ను సొంతం చేసుకుని వీలేజ్ హ్యాపీడేస్ అనే పేరును సంపాదించుకోవడం విశేషం. మెగా డాటర్ నిహారిక కొణిదెల సమర్పణలో పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ ఎల్.ఎల్.పి, శ్రీరాధా దామోదర్ స్టూడియోస్ బ్యానర్స్‌పై ఈ చిత్రం రూపొందగా యదు వంశీ దర్శకత్వం చేశారు. విడుదలైన ప్రతి చోటా సినిమాకు ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీల అప్రిషియేషన్స్ కూడా అందుకుంటోంది. తాజాగా సూపర్ స్టార్ మహేష్ 'కమిటీ కుర్రోళ్ళు' చిత్ర యూనిట్‌ను సోషల్ మీడియా ద్వారా అభినందించారు. 'కమిటీ కుర్రోళ్ళు' సినిమాకు సంబంధించి మంచి విషయాలు విన్నాను. తొలి చిత్రంతో నిర్మాతగా సక్సెస్‌గా సాధించిన నిహారిక కొణిదెలకు అభినందనలు. సినిమాలో సక్సెస్‌లో భాగమైన చిత్ర యూనిట్‌కు అభినందనలు. సినిమాను త్వరలోనే చూస్తాను' అంటూ మహేష్ తెలియజేశారు.కమిటీ కుర్రోళ్ళు' చిత్రంలో సీనియర్ నటీనటులతో పాటు 11 మంది హీరోలు, నలుగురు హీరోయిన్స్‌ను తెలుగు సినిమాకు పరిచయం చేస్తూ మేకర్స్ చేసిన ఈ ప్రయత్నాన్ని అభినందిస్తూ ప్రేక్షకులు సినిమాను ఆదరించారని ..రానున్న రోజుల్లో కలెక్షన్స్ మరింత పెరుగుతాయని ట్రేడ్ వర్గాలంటున్నాయి.




Printed , Published and Owned by Marepally Ashok , Printed at Dilip Offset Printers, H.NO. 4-110, Durga Nagar, Dilsukhnagar, Hyderabad , Ranga Reddy District - 500060 and Published from H. No 18-353/1,Vijaya Nagar Colony, Hajipally Road, Farooq Nagar, Ranga Reddy District — 509216 Telangana State.
Editor : Marepally Ashok, RNI.No :TELTEL/2023/85745. E mail id : ashok.laghs123@gmail.com. Cell. No: 8978701613